## రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




ఆకలి తీర్చే అన్నదాతకు ఆర్థిక ధైర్యం ఇచ్చే ప్రజాపాలన కాంగ్రెస్ ది అంటూ జోగిపేటలో కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రధాన రహదారి కూడలి వద్ద టపాసులు పేల్చి తమ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఆందోల్ రైతు వేదిక వద్దకు చేరుకున్నారు.





బుధవారం 25 జూన్ 2025 పేజీలు : 10


# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి



- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు
- ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి
- రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు
- లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు



## వ్యవసాయాన్ని పండుగ మార్చింది ప్రజా ప్రభుత్వం



- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- రాష్ట్రంలో తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ
- జిల్లాలో 3,75,932 మంది రైతుల ఖాతాలలో రూ.425.17 కోట్లు జమ.

## ప్రతి నెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి

అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి.

ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ : రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి

ఎస్సి, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కా రానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెం కటయ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పి ఎం.వి శ్రీనివాసరావు, ఆదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పి మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, షెడ్యూలు కులాల అధికారి ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, కె .నీలాదేవి తో కలిసి ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కె "సులు, భూ సమస్యలు,



## జనగామ ఎమ్మెల్యేను పరామర్శించిన చేర్యాల బి ఆర్ స్ నాయకులు



**చేర్యాల జూన్24( ప్రజాజ్యోతి):** ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం రోజున వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బి ఆర్ స్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి, నాలుగు మండలాల యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ కొంగరి గిరిధర్ మరియు యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ గుట్టు విప్పేసారా...

**హైదరాబాద్ :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితులైన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుల వాంగ్మూలాలు దర్యాప్తును మరింత ఆసక్తికరంగా మార్చాయి. తాజాగా విచారణలో ప్రణీత్‌రావు అసలు గుట్టు విప్పారు.ప్రణీత్ రావు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, 2018 నుంచే తెలంగాణలో రాజకీయ నాయకులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లను అనధికారికంగా ట్యాప్ చేసినట్లు వెల్లడైంది. నాలుగేళ్ల కాలంలో వేల సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయి. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిఘా కార్యకలాపాల తీవ్రతను సూచిస్తుంది. ఈ విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే ఇది గోప్యతా హక్కుల ఉల్లంఘనతో పాటు, రాజకీయ దురుద్దేశాలను సూచిస్తుంది.ప్రణీత్ రావు వెల్లడించిన మరో కీలక అంశం ఏమిటంటే, ట్యాప్ చేసిన ఫోన్ సంభాషణల డేటాను పెన్ డ్రైవ్‌లో కాపీ చేసి ప్రభాకర్ రావుకు అందించినట్లు తెలిపాడు. ఈ డేటా ఎవరికి చేరిందనే విషయంపై ప్రణీత్ రావు తనకు తెలియదని చెప్పడం దర్యాప్తులో కొత్త సందిగ్ధతను సృష్టించింది. ఈ పెన్ డ్రైవ్ ఎవరి చేతుల్లోకి వెళ్లింది, దాని ద్వారా ఎలాంటి సమాచారం ఉపయోగించబడింది అనే ప్రశ్నలు ఇప్పుడు సిట్ దర్యాప్తు దృష్టిలో కీలకంగా మారాయి.ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ప్రణీత్ రావు మరియు ప్రభాకర్ రావులను విడివిగా విచారిస్తోంది. ప్రణీత్ రావు తన చర్యలన్నీ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగాయని చెబుతుండగా, ప్రభాకర్ రావు తాను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, అన్నీ అప్పటి డీజీపీ సూచనల మేరకే జరిగాయని వాదిస్తున్నాడు. ఈ విరుద్ధమైన వాంగ్మూలాలు దర్యాప్తును మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. సిట్ ఇప్పుడు ఈ డేటా బదిలీ గొలుసు ఎక్కడిదాకా వెళ్లిందనే దానిపై దృష్టి సారించింది. ఈ కేసు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చను రేపుతోంది. కొందరు రాజకీయ నాయకులు, ముఖ్యంగా బీజేపీ నేత బండి సంజయ్, ఈ ట్యాపింగ్ వ్యవహారం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఆరోపిస్తున్నారు. అయితే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా చిత్రీకరిస్తూ, దర్యాప్తును ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ రాజకీయ ఒత్తిళ్లు సిట్ దర్యాప్తును మరింత సవాలుగా మార్చాయి.సిట్ దర్యాప్తు ఇప్పుడు పెన్ డ్రైవ్ గమనాన్ని గుర్తించడంపై కేంద్రీకరించింది. ఈ డేటా ఎవరి చేతుల్లోకి వెళ్లింది, దానిని ఎలా ఉపయోగించారు అనే విషయాలు ఈ కేసు యొక్క తదుపరి దశను నిర్ణయిస్తాయి. అదనంగా, రివ్యూ కమిటీ నుంచి

## ప్రియుడి కోసం తల్లిని చంపిన మైనర్ బాలిక

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని జీడిమెట్లలో దారుణం జరిగింది. 10వ తరగతి చదువుతున్న బాలిక ప్రియుడితో కలిసి కన్నతల్లిని చంపేసింది.. మానవ సంబంధాలను ప్రశ్నార్థకం చేసిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రేమ వ్యవహారం తెలిసి తల్లి మందలించిందన్న కోపంతో తన ప్రియుడు, అతని తమ్ముడుతో కలిసి కూతురు కన్నతల్లినే చంపేసింది.. జీడిమెట్లలోని ఎన్ఎల్‌బీ నగర్‌లో ఈ దారుణ ఘటన జరిగింది. 10వ తరగతి చదువుతున్న తేజశ్రీకి.. నల్లగొండకు చెందిన పగిల్ల శివ (19) అనే యువకుడితో 8 నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసుకుంది. డీజే ప్లేయర్ అయిన శివ ? తేజశ్రీ ఫోన్లు, మెసేజ్‌లతో ప్రేమలో మునిగిపోయారు. అయితే.. వీరిద్దరి ప్రేమ వ్యవహారం తల్లికి తెలిసింది. ఈ వయసులో ఇది సరైన పద్ధతి కాదని? బాగా చదువుకోవాలని కూతురిని మందలించింది. తమ ప్రేమకు అడ్డుగా ఉన్న తల్లిని చంపేయాలని డిసైడ్ అయింది. ఈ విషయాన్ని ప్రియుడు శివకు చెప్పింది. ఇద్దరూ కలిసి హత్యకు స్కెచ్ వేశారు. అందుకు శివ తన తమ్ముడు పగిల్ల యశ్వంత్(18) సహాయం తీసుకున్నాడు. ఈ క్రమంలో శివ, యశ్వంత్ ఇంటికి రాగా.. తేజశ్రీ కలిసి ముగ్గురూ కలిసి ఒంటరిగా ఉన్న తల్లిని కిరాతకంగా చంపేసారు. స్థానికుల ఫిర్యాదుతో జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ముగ్గురు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు.. ఐదు రోజుల క్రితం తేజశ్రీ ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది.. ఈ క్రమంలోనే.. మైనర్ బాలికతో పాటు ఇద్దరు అబ్బాయిలు నిన్న సాయంత్రం ఇంటికి వచ్చి చున్నీతో ఉరివేసి తలపై బాది అంజలిని హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. చంపిన చున్నీని నిందితుడు నడుముకి కట్టుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.తేజశ్రీ తల్లి అంజలి తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఫోక్ సింగర్‌గా ఉన్నారు. తొర్రూరు దగ్గర ఇనుగుర్తి స్వగ్రామం. కూతురే తల్లిని ఇలా దారుణంగా చంపేయడంతో ఆ కళాబృందంలో సభ్యులంతా ఇప్పుడు షాక్‌లో ఉన్నారు.అంజలి మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఐదు రోజుల క్రితం తేజశ్రీ ప్రియుడితో కలిసి ఇంట్లో నుంచి వెళ్ళిపోయిందని.. ఈ విషయం గురించి పోలీసులకి ఫిర్యాదు కూడా చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. నిన్న సాయంత్రం ఐదు గంటల సమయంలో చిన్న కూతురు లేని సమయంలో పెద్ద కూతురు ప్రియుడుతో కలిసి హత్య చేసినట్లు తెలిపారు. చిన్న కూతురు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం తమకు తెలిసినట్లు తెలిపారు.

## స్వదేశానికి పెద్ద ఎత్తున ఇండియన్స్

**న్యూఢిల్లీ :** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య టెన్షన్లు తగ్గలేదు. 11 రోజులుగా జరుగుతున్న యుద్ధంతో అక్కడి జనజీవనం భయానకంగా మారింది. జెరూసలెం లాంటి కొన్ని నగరాలైతే ఏ క్షణం ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు . ఇటు.. యుద్ధభూమి నుంచి భారత పౌరులను స్వదేశానికి తరలించే ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. ఐదు రోజుల్లో ఇరాన్ నుంచి ఎనిమిది విమానాల్లో 1700 మందికి పైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. 162 మంది భారతీయులు ఇజ్రాయెల్ నుంచి జోర్డాన్ సరిహద్దు దాటి వచ్చారు. టెల్‌అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంనుంచి బస్సుల్లో భారతీయులను జోర్డాన్‌కి తరలిస్తున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తీసుకొస్తున్నారు.అటు.. ఇరాన్ నుంచి ఇజ్రాయిల్ నుంచి సొంత రాష్ట్రాలకు వస్తున్నారు తెలుగువారు. ఇప్పటి వరకు ఇరాన్ నుంచి నలుగురు, ఇజ్రాయెల్ నుంచి ఇద్దరు విద్యార్థులు తిరిగివచ్చారు. ఢిల్లీ నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న విద్యార్థులకు తోడుగా నిలబడి అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నారు తెలంగాణ భవన్ అధికారులు. సోమవారం సాయంత్రం నాలుగున్నరకు 291 మందితో ఒక విమానం, రాత్రి పదకొండున్నరకు 165 మందితో ఒక విమానం ఢిల్లీకి చేరుకున్నాయి. ఇందులో వచ్చే మొత్తం 18 మంది తెలుగు విద్యార్థులను స్వస్థలాలకు పంపేందుకు ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉంటే బిహార్ శివాన్ జిల్లాకు ఓ కుర్రాడు ఇరాన్‌లో మిస్సయ్యాడు. ఇంజనీరింగ్ చదువుకున్న పాతికేళ్ల సిరాజ్ అలీ అన్సారీ ఒక పెట్రోలియం కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్‌గా చేరాడు. జూన్ 9న సౌదీ అరేబియా నుంచి ఇరాన్ చేరుకున్నాడు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**మర్కూక్ జూన్ 24(ప్రజాజ్యోతి )**ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరమని కాంగ్రెస్ సీనియర్ నేత మంద నాగిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన తెడ్డు సాయిమల్లుకు రూ. 60 వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కును వారి కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొయిజ్ హన్మంతరెడ్డి రాజు పోచయ్య రాజిరెడ్డి శ్రీను భాస్కర్ దుర్గయ్య కలిసి చెక్కును అందించారు.

## ఎడ్యుకేషన్ హబ్ గా హుస్నాబాద్

- లా,ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుపై స్థానికుల హర్షం
- కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సంబరాలు
- హుస్నాబాద్ అభివృద్ధి లక్ష్యంగా మంత్రి పొన్నం
- సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య



**హుస్నాబాద్, జూన్ 24( ప్రజా జ్యోతి ) :** హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో హుస్నాబాద్ నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ గా మారనుందని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు.బుధవారం రోజున రాష్ట్ర కేబినెట్ సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాల 2025- 2026 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 2026 విద్యా సంవత్సరానికి బీటెక్ ఈసీఈ, సివిల్, ఐటీ, బీటెక్ ఏఐ కోర్సుల గాను ప్రతి విభాగంలో 60 సీట్ల గాను మొత్తం 240 మంది విద్యార్థులకు అడ్మిషన్లు అనుమతులు లభించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రాధాన్యత ఇస్తున్నారని ఇందుకు నిదర్శనమే వెనుకబడిన హుస్నాబాద్ ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడమని అన్నారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు నెరవేరుస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటి సత్యనారాయణ, వెన్న రాజు, మార్క్ అనిల్ గౌడ్, చిత్తారి రవీందర్, వల్లపు రాజు, బూరుగు కృష్ణస్వామి, పెరమండ్ల నర్సాగౌడ్, జవహర్, బీక్యా నాయక్, గడిపె రమాదేవి, పచ్చిమట్ల రాధ, కమలమ్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# ఫుట్ పాత్ ల కబ్జా నుండి విముక్తి చేయండి

?కాలనీవాసులు ఎంపీడీవో కు ఫిర్యాదు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 24** పాదాచారుల కోసం ఏర్పాటుచేసిన ఫుట్ పాత్రను కబ్జాదారుల నుండి విముక్తి చేయాలని కోరుతూ కౌడిపల్లి రామాలయం వీధి కొత్త కాలనీకి చెందిన కాలనీవాసులు మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కౌడిపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ జాతీయ ప్రధాన రహదారి ఇరువైపులా నేషనల్ హైవే ఫుట్ పాత్రను పాదచారుల కోసం ఏర్పాటు చేసినప్పటికీ దానిని స్వలాభం కోసం కొంతమంది వ్యాపారస్తులు అడ్డగా మార్చుకున్నారని ఏళ్లు గడుస్తున్నా ఏతేర్చగా వ్యాపారం చేసుకుంటూ పాదాచారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు ఉదయం స్కూల్ పిల్లల్ని పాఠశాల బస్సు ఎక్కించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫుట్ పాత్ మీద అడ్డంగా సామాన్లు వేయడంతో నడవడానికి వీల్లేకుండా మారిపోయిందని దాని పక్కన దారి పొడవున కార్లు బైకులు పార్క్ చేస్తున్నారని స్కూల్ పిల్లలు పాదాచారులు హైవే రోడ్డుపై నడవాలంటే జంకుతున్నారు అన్నారు ప్రతినిత్యం రహదారిపై ఎన్నో ప్రమాదాలు చూస్తున్నామని అలాంటిది గ్రామంలో చిన్న పిల్లలు వృద్ధులు వికలాంగులు ఇలా ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిమ్మకు నీరెత్తినట్లు ఫుట్పాత్ కబ్జాదారులు పేట్రేగిపోతున్నారని మండిపడ్డారు గతంలో పలుమార్లు ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో తిరిగి మరోసారి వినతి పత్రాన్ని అందిస్తున్నట్లు తెలిపారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గతంలో కబ్జాదారులకు అధికారులచే సూచించినప్పటికీ ఎవరు స్పందించలేదని అన్నారు వెంటనే మూకుమ్మడిగా నోటీసులు ఇస్తామని లేకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాలీముల్లా, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కాలనీ వాసులు తిరుమలేష్, వెంకటేశ్వరరావు ,లక్ష్మణ్, నాసర్ ఖాన్, మహేష్ ,మల్లేష్ యాదవ్, సుధాకర్, నర్సింలు, దశరథ్, తదితరులు పాల్గొన్నారు

# రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

అందోల్-జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

జోగిపేటలో రైతు భరోసా సంబరాల సందర్భంగా భారీ ర్యాలీ



**ఆందోలు, జూన్ 24, (ప్రజాజ్యోతి):** ఆకలి తీర్చే అన్నదాతకు ఆర్థిక ధైర్యం ఇచ్చే ప్రజాపాలన కాంగ్రెస్ ది అంటూ జోగిపేటలో కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రధాన రహదారి కూడలి వద్ద టపాసులు పేల్చి తమ ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఆందోల్ రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. అంతకుముందు జోగిపేటలోని ప్రధాన కూడలి వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పంటలు పండించడానికి కృషి చేస్తున్న రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడి ఆర్థిక సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. కేవలం 9 రోజుల్లో 9వేల కోట్లు రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల కష్టసుఖాల్లో ఒడిదుడుకుల్లో అండగా నిలబడుతుందని అందులో భాగంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా సంబరాలు నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు అందజేత

సీఎంర్ఫ్. చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**కల్హే ర్ /నారాయణఖేడ్.**

**24. జూన్ ట ప్రజా జ్యోతి :** నారాయణఖేడ్ ఎమ్మెల్యే గారికి క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి. చెక్కులు 156 కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కులు 165 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరల వరకు సమయం పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. రాజీవ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తదితర మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## కలెక్టర్ చేతుల మీదుగా ఎన్ ఎస్ పి సి పోస్టర్ ఆవిష్కరణ

జూలై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం




**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 24:** మెదక్ జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్ ఎస్ పి సి) 2025 పోస్టర్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. "వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాల్సిన అవసరం ఉంది," అని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ కోర్ తయారుచేసిన పోస్టర్ ని విడుదల చేసి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా పిలుపునిచ్చారు. శీట అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి నిర్వహిస్తోంది. ఈ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుంది. ఈ పోటీకి కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహాయ సహకారం ఉంది. ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబడతాయి. 1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహించబడుతుంది. ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలి. హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ లభ్యం. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు ు మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాది మరింత విస్తృతమైన విద్యార్థుల భాగస్వామ్యం ఆశిస్తున్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించ బడుతుంది: 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు / సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి -సర్టిఫికెట్ లభిస్తుంది. విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుంది. వివరాలకు: ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మరియు ఎన్ జి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 24** తూప్రాన్ మండలంలోని ఘనపూర్ గ్రామంలో పెండెం మల్లేష్ అనారోగ్య కారణాలవల్ల మల్లారెడ్డి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఉన్నత వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక తూప్రాన్ మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు మహేష్ తో తెలుపగా, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి సహాయ సహకారాలతో 52,500 చెక్కు మంజూరు కావడం జరిగింది.అట్టి మంజూరైన చెక్కును ప్రతాప్ రెడ్డి మరియు మండల ఉపాధ్యక్షుడు మహేష్ యాదవ్ చేతుల మీదుగా బాధ్యత కుటుంబానికి మంగళవారం అందించారు.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి





...రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు

ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారుల ద్వారా పూర్తి చేయాలి

రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు

లక్షా 25 వేల ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణ లక్ష్యంగా చర్యలు

ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్

**సంగారెడ్డి , జూన్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పిడి హౌసింగ్ చలపతిరావు, పిడి డిఆర్డిఏ జ్యోతి, అటవీ శాఖ అధికారి శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తీర్థయాత్రలకు జూలై 05 వ తేదీ నుండి జూలై 13 వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లు

టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్




**సంగారెడ్డి , జూన్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=** తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 వ తేదీ నుండి జూలై 13 వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ వివరాలు : (ఐదు జ్యోతిర్లింగ యాత్ర రాజ్గదీ+43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ ఓంకారేశ్వర్) త్రయంబకేశ్వర్ - భీమశంకర్ ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ?డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281495843,9281030750,9281030749 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిన్ రెడ్డి




**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 24** మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం కామారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో గల హెలిప్యాడ్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి. అనంతరం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డిని ని, మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో జిల్లా గ్రంథాలయ అభివృద్ధి పనుల కోసం టాయిలెట్స్ కాంపౌండ్ వాల్ తదితర వాటికోసం ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# గిరిజన బాలుర పాఠశాల వసతి గృహంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు సామాగ్రి పంపిణీ

పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు

**కల్హే ర్. 24. జూన్. ట(ప్రజాజ్యోతి ఊ** నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని జుక్కల్ శివారులో గల గిరిజన బాలుర పాఠశాల వసతి గృహంలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం విద్యా పై ప్రత్యేక శ్రద్ధ పనిచేస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న లి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ?? తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా విద్యను ఎక్కువగా శ్రద్ధ చూపిస్తున్నామని విద్య ఉంటేనే ఏదైనా సాధిస్తారని ఉద్దేశంతో ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ?? అలాగే గురుకుల పాఠశాలలు మరియు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు కావలసిన నిత్యవసర సామాగ్రిని మొత్తం 14 వస్తువులను విద్యార్థులకు అందించింది అందులో 1.పెట్టే2.ప్లేట్, 3.గ్లాస్4.కర్రీ బౌల్, 5, చెంచా6. బెడ్ షీట్7.కార్పెట్,8, టవలు,9, స్పోర్ట్స్ డ్రెస్10.నైట్ డ్రెస్,11నోట్ పుస్తకాలు12, పాఠ్య పుస్తకాలు,13, బనియన్, 14,టవల్ వంటి నిత్యఆవసర వస్తువులు పాఠశాల ప్రారంభమైన అన్నారు. గత పది సంవత్సరాల నుండి విద్యార్థుల డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే డైట్ మరియు కాస్మోటింగ్ చార్జీలను 40 శాతానికి పెంచడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ప్రభుత్వం పేద




విద్యార్థుల పట్ల ఇంత శ్రద్ధతో విద్యార్థులకు అన్ని విధాలుగా అవసరమయ్యే వన్ని అందుబాటులో ఉంచారు కనుక విద్యార్థులందరూ మంచి విద్యను నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అలాగే ఉపాధ్యాయులకు మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని విద్యార్థులకు ఎమ్మెల్యే గారు చెప్పారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు గిరిజన విద్యార్థుల హాస్టల్ ప్రధానోపాధ్యాయులు బాలమణి, వినోద్ పాటిల్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, పట్లోళ్ల నాగిరెడ్డి, శ్రీకాంత్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండుగ మార్చింది ప్రజా ప్రభుత్వం



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాష్ట్రంలో తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ

జిల్లాలో 3,75,932 మంది రైతుల ఖాతాలలో రూ.425.17 కోట్లు జమ.

18 నెలల కాలంలో రాష్ట్రంలో 80,000 కోట్ల రూపాయలు వ్యవసాయ అభివృద్ధికి కేటాయింపు

**సంగారెడ్డి , జూన్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం ఆందోల్ వ్యవసాయ క్లస్టర్, సంగుపేట గ్రామం లో ని రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ రైతులను ,అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.వ్యవసాయం దండగ నుంచి పండుగగా మార్చింది ప్రజా ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయాన్ని జమచేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. సంగారెడ్డి జిల్లా లో 3,12879మంది రైతుల ఖాతాలలో రూ.383.48 కోట్ల



రూపాయలు ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి డబ్బులు రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సుభిక్షంగా ఉండేలా కృషి చేస్తున్నది అన్నారు రైతు రాజుగా ఉండేలా వ్యవసాయాన్ని పండుగలా మార్చే విధంగా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా పథకంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలు కి రూ 500 బోనస్, రూ .2 లక్షల రుణమాఫీ లాంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో రైతు భరోసా 95 శాతం మంది రైతులకు అందజేసినట్లు త్వరలో మిగిలిన ఐదు శాతం మంది రైతులకు కూడా రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు రైతు భరోసా డబ్బులను వినియోగించుకొని ధాన్యమైన ఎరువులు విత్తనాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్ డీలర్ల వద్ద కొనుగోలు చేసి బంగారు పంటలు పండించాలని ఈ సందర్భంగా జిల్లాలోని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో పాండు, సంబంధిత శాఖల అధికారులు రైతులు ,రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంగుపేట వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి , జూన్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ంగుపేటలోని వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య మంగళవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు వివరాలు సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు కళాశాలలో తరగతి గదులను హాస్టల్ రూములను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలో కల సౌకర్యాలను పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వివరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో పాండు, కళాశాల ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా ప్రభుత్వం: రాజిరెడ్డి

9రోజుల్లోనే 9వేల రూపాయల కోట్ల రైతు భరోసా

70లక్షల మంది రైతు ఖాతాలో నిధులు జమ

రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం

నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం అనేక రకాల పథకాలు అమలు చేస్తుందని, రైతుల పక్షాన అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి ప్రసంగించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పయనిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించారు. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందజేసి రైతు బాంధవుడిగా నిలిచాడని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి నెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి.






**అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి.**

**ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ**

**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్**

**చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 24 :** ఎస్సి, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కా రానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెం కటయ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పి ఎం.వి శ్రీనివాసరావు, ఆదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పి మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, షెడ్యూలు కులాల అధికారి ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, కె .నీలాదేవి తో కలిసి ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కె "సులు, భూ సమస్యలు, సర్వీస్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు . భారత రాజ్యాంగంలో ఇచ్చిన హక్కు లను అనుభవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అందరు సమానమేనని వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతినెల మూడు నెలలకు ఒకసారి తప్పక జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశా లు నిర్వహించాలని తెలిపారు. ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని, శాఖల వారి అధికారులు పాల్గొనాలని సూచించారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాల న్నారు.అన్ని మండలాల్లో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినో త్సవం నిర్వహణపై కార్యాచరణ తయా రు చేయాలని, దినోత్సవ సమాచారం కమిషన్ కు పంపాలని తెలిపారు.పౌర హక్కుల దినోత్స వ నిర్వహణపై ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో ాూూాఅన్ని వర్గా ల ప్రజలు పాల్గొనాలని, ఎస్సి, ఎస్టీల హక్కుల గురించి, చట్టాలు గురించి అవగా హన కల్పించాలని తెలిపారు. పౌర హ క్కుల దినోత్సవం నిర్వహిస్తే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకా శం ఉంటుందని తెలిపారు. కమిషన్ అన్ని జి ల్లాల్లో పర్యటించి చట్టంలో అందరూ స మానమేననే విధంగా అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి విచా రణ అవసరం లేకుండా తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. , ఎస్సి, ఎస్టీ లకు మంజూరైన యూనిట్లకు సబ్సిడీ నిధులు మంజూరు. కృషి చేయాలని సూచించారు. పెండింగ్ వివరాలు కమిషన్ కు ఇస్తే మంజూరుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలి పారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కలెక్టర్ల సమావేశంలో ఎస్సీ ఎస్టీ పథకాలపై చర్చించి వారి అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగిందని ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అంబేద్కర్ భవన్ నాలెడ్జ్ సెంటర్ గా అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దామని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ విషయంలో మున్సిపల్ కౌన్సిల్ తో సంప్రదించి మున్సిపా లిటీ ఆదాయ మార్గాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు రాజీవ్ యువ వికాస పథకం సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే. గ్రౌండింగ్ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం



**రైతుల సంక్షేమమే ధ్యేయంగా సి ఎం కృషి**

**మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్**

కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 24 : మండల కేంద్రంలో రైతు వేదికలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను వేడుకలను ఘనంగా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు..తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు తెలంగాణ యావత్ రైతాంగానికి రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి సహచర మంత్రివర్గ సభ్యులకు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అంతేకాకుండా రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులనుదేశించి ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ,ఏఓ శ్వేతా కుమారి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వజ్రాల చంద్రశేఖర్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ బండి మల్లేశం, తుక్కాపూర్ తాజా మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం ,రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, వసురంతాండ గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ నాయక్,గుట్ట శీను రైతులు అశోక్, వడ్ల చంద్రం ,ఏనగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ పెద్దఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అంబేద్కర్ పూలే సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రహీం.బృందం.



**కల్హే ర్. 24 జూన్.ట ప్రజాజ్యోతిఊ** సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్. పి. ప్రావీణ్య కు అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీం వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛముతో శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి, మరియు అసైన్డ్ ల్యాండ్ భూములు ఉన్న రైతులకు పూర్తి సర్వ హక్కులు కల్పించాలని వినతి పత్రం అందించారు 1977 ఓ పి టి చట్టం రద్దు చేసి పూర్తి హక్కులను కల్పించాలని కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రం పేర్కొన్నారు.గతం లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డంపింగ్ యార్డ్ కు స్మశాన వాటిక లకు క్రీడ మైదానాల పెరు మీద పేద ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ భూములను లాక్కున్నారు అని అన్నారు. అందుకోసం అసైన్డ్ భూములు ఉన్న రైతులకు సర్వ సమాన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపాలని వారు అందులో పేర్కొన్నారు గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పేద రైతులకు అసైన్ భూములను అధికారంలో ఉన్న కారణంగా రైతులకు పూర్తి హక్కులను కల్పించి న్యాయం చేయాలని వారు కోరారు ఈ విషయంలో జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు అందరు అసైన్డ్ ల్యాండ్ భూములు కలిగిన రైతులకు న్యాయం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేయాలని అందులో విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి పి ఓ టి చట్టం రద్దుచేసి పేద రైతులకు పూర్తి హక్కును కల్పించేందుకు చట్టం రూపొందించాలని వారు తెలిపారు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రం లో ఇచ్చిన వారిలో అంబేద్కర్ పూలే సేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి రాష్ట్ర కార్యదర్శి గౌస్ చిస్తి, జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అఖిల్, జహీరాబాద్ డివిజన్ బాధ్యులు నవీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**




**జగదేవ్ పూర్, జూన్ 24(ప్రజాజ్యోతి)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన జగదేవ్ పూర్ లో అమర రాము కు 60 వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఆయన ఇబ్బందులు పడుతుండగా వారికి సీఎంఆర్ ఎంతో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, చంద్రశేఖర్ రెడ్డి బింగి నరసింహులు, వెంకటరామరెడ్డి తదితరులున్నారు

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం..

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ..లి

**కల్హేర్. 24. జూన్ట ప్రజాజ్యోతిఈ** నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున అకౌంట్లో జమ చేసిన సందర్భంగా ఈరోజుకి రైతు భరోసా మొత్తం నిధుల పంపిణీ పూర్తయిన సందర్భంగా రైతు భరోసా సంబరాలను రైతులతో కలిసి నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యు లు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి అధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మల్లిఖార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ గారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి,టాపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గానికి 108 కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం కింద రైతులందరికీ వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని ఇది ఇందిరమ్మ రాజ్యం అని,ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు.. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని,మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు.. ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం




లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని,కానీ ఇవేమీ కనపడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.. ఇప్పటికైనా మా ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గ్రహించి దురుద్దేశంతో చేసే విమర్శలు మానుకోవాలని రైతులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు రావాలని హితము పలికారు.. రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని,అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు అందరూ కలిసి పనిచేస్తున్నారన్నారు.. రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.. రైతు వేదిక ఆవరణలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో వారితో పాటు నిజాంపేట్ మండల రైతులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేత

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**కల్హేర్. / నారాయణఖేడ్ 24. జూన్ ట(ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి రాత్రి పేదవాడికి ఇందిరమ్మ ఇండను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను లి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారులి లి ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని వారు అన్నారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే గారు అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వలన ఆర్థిక అవరోధాలు ఉన్న ప్రతి ఇంట సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయ హస్తం మహనీయులన్నీ తూచా తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు .రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చినవని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే తో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు హౌసింగ్ డిప్యూటీ సతీష్ తివారి, హౌసింగ్ ఏ ఈ.,సత్యనారాయణ, అంకుష్ ,గారు మరియు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,మున్సిపల్ కౌన్సిలర్లు,పలు మున్సిపల్ వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,కాంగ్రెస్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లి

**కల్హేర్. / నారాయణఖేడ్ 24. జూన్ ట(ప్రజా జ్యోతి ఈ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి రాత్రి పేదవాడికి ఇందిరమ్మ ఇండను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను లి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారులి ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని వారు అన్నారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే గారు అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వలన ఆర్థిక అవరోధాలు ఉన్న ప్రతి ఇంట సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయ హస్తం మహనీయులన్నీ తూచా తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు .రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చినవని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే తో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు హౌసింగ్ డిప్యూటీ సతీష్ తివారి, హౌసింగ్ ఏ ఈ.,సత్యనారాయణ, అంకుష్ ,గారు మరియు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,మున్సిపల్ కౌన్సిలర్లు,పలు మున్సిపల్ వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,కాంగ్రెస్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

ఎ ఎస్సై సుధాకర్



కొల్చారం (ప్రజాజ్యోతి )జూన్ 24: మండలపరిధిలోని పోతం శెట్టి పల్లి ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం నాడు ఏ ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి, గుట్కా మాదకద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయని, ఎవరైనా అక్రమ రవాణా చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నూతన వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాల పై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. కార్యక్రమంలో,పిసి లు శంకర్ రావు, రాజు సిబ్బంది ఉన్నారు.

# చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందివ్వాలి

**పట్టణ ప్రజలందరూ స్వచ్ఛతలో భాగస్వాములు కావాలి**

**పరిశుభ్రమైన పట్టణ తయారీకి సహకరించాలి**

**హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్**



**హుస్నాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** ప్రజలందరూ స్వచ్ఛతలో భాగస్వాములై హుస్నాబాద్ పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణంగా తయారు చేయాలని, డంపు యార్డ్ లేని పట్టణంగా చెయ్యాలంటే పట్టణ ప్రజలు చెత్తను మూడు రకాలు తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందివ్వాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 100 రోజుల కార్యక్రమ కార్యచరణలో భాగంగా మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ఉన్న షి టాయిలెట్స్ వద్ద పురపాలక సంఘ కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కమిషనర్ శ్రమదాన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బందితో కలిసి టాయిలెట్ ముందు శుభ్రపరచడం, స్ప్రే చేయడం, బ్లీచింగ్ చల్లడం, చెత్తను తొలగించడం లాంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ పబ్లిక్ టాయిలెట్స్ వాడుకోవాలన్నారు. పట్టణంలో బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని తెలిపారు. టెంపుల్ కు వచ్చే భక్తులు, పట్టణ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు జలంధర్, శివకుమార్, సాంబరాజు, భవాని, శారద, వెంకటేష్ , జవాన్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

**అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలి**

**నూతన చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ తోట మహేష్**



**హుస్నాబాద్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. మంగళవారం పొట్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బృందం తోకలిసి అవగాహన కల్పించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సంధ్య, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

**౹రైతు భరోసా ఉత్సవాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

**౹కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 24:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులుగా జమ చేసి రికార్డు సృష్టించారు అని శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు,రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది రైతులకు నేరుగా నిధులు జమ చేసి,నిజమైన రైతు బాంధవుడిగా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు భరోసా సంబరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచి కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు, అంతకుముందే శివ్వంపేట మండల వ్యవసాయ అధికారిని లావణ్య, వినీత, వ్యవసాయ అధికారులతో కలిసి రైతు భరోసా విజయోత్సవ సంబరాలు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు,అనంతరం నవీన్ గుప్తా మాట్లాడుతూ "రైతులకు భరోసా కల్పించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయం.రైతన్నలకు భవిష్యత్తులో మరింత మద్దతు ఇస్తారని నమ్మకం ఉంది" అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు వారాల గణేష్, బిల్లిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్, దావూద్ భాయ్,ప్రభు లింగం గౌడ్, షేక్ అలీ, ఆంజనేయులు, ఈసారపు రాజు గౌడ్, ఈసారిపు శ్రీనివాస్ గౌడ్, హరికృష్ణ,మహేష్,కార్తీక్,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు..

## ఆపదలో....అండగా నిలిచిన రిపోర్టర్..!



**జగదేవపూర్ : జూన్ 24(ప్రజాజ్యోతి)మండలం లోని** కొండపూర్ గ్రామానికి చెందిన తిగుళ్ళ రాజు ఐదు రోజుల క్రితం అప్పుల బాధ తో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే కగా మంగళవారం రిపోర్టర్ రామచంద్రం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేశారు, అదే విధంగా గ్రామ మాజీ సర్పంచ్ జహంగీర్ మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అనంతరం వారి కుటుంబానికి 50 కేజీ ల సన్న బియ్యం అందజేశారు. అదే గ్రామానికి చెందిన పలువురు బాధిత కుటుంబానికి ? 1500/- రూ.అర్థిక సహాయం అందజేశారు, ఈ సందర్భంగా రిపోర్టర్ రామచంద్రం మాట్లాడుతూ రాజు మృతి చాలా బాధాకరం అని చెప్పారు, వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు.ఆ కుటుంబానికి ఎప్పుడు ఏ వసరం వచ్చినా ఆ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంటఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామస్తులు జహంగీర్, కృష్ణ, అంజి, లక్ష్మణ్, చంద్రమౌళి, శ్రీలత, సాయిలు, మల్లేశం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసుల పట్ల పోలీసుల నిర్లక్ష్యం

**గజ్వేల్ ప్రజా జ్యోతి జూన్ 24** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ పిర్యాదు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల సంఘటన లపై గజ్వేల్ డివిజన్ పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు దళిత బహుజన ఫ్రంట్ పిర్యాదు చెసింది.మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ నేతలు పి.శంకర్,దాసరి ఎగొండ స్వామి,పొతరాజు శంకర్,బ్యాగిరి బెజ్జంకి తిరుపతి లు బాధితుల తో కలిసి విన్నవించారు. కూకునూర్ పల్లి పోలీస్ స్టేషను పరిధి లోని ముద్దాపూర్ గ్రామానికి చెందిన ఎలూరి రాజవ్వ,నర్సయ్య కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణ చేసినప్పటికీ ఇ కేసు విచారణలో అప్పటి ఎసిపి నిర్లక్ష్యం వహించి తప్పుడు కేసుగా కేసు ను క్లోజ్ చెసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పిర్యాదు చేయగా చైర్మన్ స్పందించి తిరిగి విచారణ చేయాలని పొలీస్ కమిషనర్ ను,గజ్వేల్ ఎసిపి ని ఆదేశించారు. బాధితులకు నషపరిహారం చెల్లించాలని కొరారు.జిల్లా లో బెస్ట్ చెల్లించకపొవడంతో ప్రవెట్ పాఠశాలల యాజమానులు విద్యార్థులను తీవ్ర ఇబ్బందుల పాలు చెస్తున్నారని వివరించారు.చిన్నకొడూర్ మండలం రాముని పట్ల, మేడిపల్లి చెయించాలని డిబిఎఫ్ నాయకులు కొరారు.నంగనూరు మండలం ముగ్దుం పూర్ గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ రిజిస్ట్రేషన్ చెయించిన వారి నిలదిస్తే కులం పేరుతో దూషించి అవమాన పర్చారని విన్నవించారు.కొమురవెళ్ళి మండల పంచాయతి కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చిన్నకొడూర్ మండలం మేడిపల్లి లో అసైన్డ్ భూమి ని కబ్జాచేసిన వారి నుండి స్వాధీనం చేసుకొని దళితులకు పంపిణీ చేయాలన్నారు. దుబ్బాక మండలం హబ్షిపూర్ కు చెందిన మూడెకారాల దళిత భూ హక్కు దారులకు విద్యుత్ కనెక్షన్ లు మంజూరు చేయాలని విన్నవించారు.